క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో బైపాస్ రోడ్డు, మహిళా సమాఖ్య భవనం నిర్మాణ పనులను ఎంపీపీ సంగీతరాజేందర్ ఆదివారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ శ్రీనివాస్, రైతుబంధు సమితి కన్వీనర్ రమేష్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, వహీద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే నారాయణపల్లె నుంచి మహిపాల్ తండా వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ ప్రారంభించారు. సర్పంచ్ శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, రాఘవ రెడ్డి, గణేష్, నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలో..



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్, మైలారం, చల్లగారిగే గ్రామంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ ,ఎంపీటీసీలు పెండ గంగాధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలు షురూ!



సిరికొండ: మండలంలో వానాకాలం వరి కోతలు ప్రారంభమయ్యాయి. కొండూర్, మైలారం, సిరికొండ తదితర గ్రామాల్లో కోతలు నడుస్తున్నాయి. హార్వెస్టర్ల ద్వారా రైతులు తమ పొలాలను కోత చేస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

సిరికొండలో 'మేరీ మాటీ - మేరా దేశ్'



సిరికొండ: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'మేరీ మాటీ–మేరా దేశ్' కార్యక్రమం కింద మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆదివారం మట్టి సేకరించారు. అమర సైనికుల స్మారకార్థం నిర్మాణానికి గ్రామగ్రామాన ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి దేశ రాజధానికి పంపనున్నట్లు వారు తెలిపారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, శ్రీనివాస్, రామస్వామి, బాబురావు, శ్రావణ్‌రెడ్డి, సంజీవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం : నగరంలోని కోటగల్లీకి సంబంధించిన పద్మశాలి సంఘం తర్ప–16 సంఘం అధ్యక్షులుగా గడ్డం గంగాధర్, ప్రధానకార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా లింబాద్రి ఆదివారం ఎన్నికయ్యారు. సభ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డొంకేశ్వర్ మండలంలో పెరిగిన ఓటర్ల సంఖ్య

డొంకేశ్వర్(ఆర్మూర్): ఇటీవల విడుదలైన ఓటర్ల తుది జాబితాను పరిశీలిస్తే డొంకేశ్వర్ మండలంలో ఓటర్ల సంఖ్య పెరిగింది. పాత ఓటర్లు 15,680 ఉండగా 599 మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారు. దీంతో మండల ఓటర్ల సంఖ్య మొత్తం 16,279కి చేరుకుంది. ఇందులో 7,518మంది పురుషులు, 8,760 మంది మహిళలు ఉన్నారు. నూతన ఓటర్ల జాబితాను అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో ప్రదర్శించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో ఆదివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ చింత మల్లారెడ్డి, ఎంపీపీ మాస్త ప్రభాకర్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు డీసీ గంగాధర్, వోతిలాల్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యనగర్‌లో అనేక సమస్యలు!

- అధ్వానంగా రోడ్లు, డ్రెయినేజీలు
- ఇబ్బందుల్లో స్థానికులు
- పట్టించుకోని పాలకులు



కాలనీలోని మురికికాలువలు



ఆర్యనగర్‌లోని రోడ్డుపై నిలిచిన నీరు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యనగర్‌లో నెలకొన్న సమస్యలతో స్థానికులు సతమతమవుతున్నారు. ఒకప్పుడు బోర్గాం(పీ) గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆర్యనగర్ కొన్నేళ్ల క్రితం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయ్యింది. దాంతో ఇక తమ కాలనీ ఎంతో అభివృద్ధి చెందుతుందని కాలనీవాసులు ఆశించి భంగపడ్డారు. కాలనీలోని రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏ చిన్నపాటి వర్షాలు కురిసినా చాలు రోడ్లన్నీ బురదమయంగా మారి నడిచేందుకు తీవ్ర ఇబ్బంది ఉంటుంది. రోడ్లు బాగుచేయాలని స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేకుండా పోతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నగరంలో గత యేడాది కాలంగా పలు డివిజన్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతుంటే తమ కాలనీలో ఎందుకు అభివృద్ధి పనులు చేయటంలేదని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు తాము అన్ని విధాల పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నా కనీస మౌలిక వసతులు కల్పించటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మురికికుంటలుగా ఓపెన్‌ప్లాట్లు..

కాలనీలో ఎటుచూసిన ఒక్క పక్కా డ్రెయినేజీ కనిపించదు. ఇళ్లలోని మురుగునీరంతా అక్కడికక్కడే భూమిలో ఇంకిపోతోంది. ఫలితంగా బోరు నీళ్లు కలుషితం అవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. కాలనీలో ఓపెన్ ప్లాట్లు ఉండటంతో అందులో మురుగునీరు చేరి కుంటలుగా మారుతున్నాయి. వీటిపై దోమలు వృద్ధి చెందడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతల రోడ్లతో నరకం..



ఆర్యనగర్‌లో ఎటుచూసినా మట్టిరోడ్లు, గుంతలు పడిన రోడ్లు ఉన్నాయి. రోడ్లు బాగుచేయాలని ఎన్నిసార్లు చెప్పిన ఎవరూ పట్టించుకోవటం లేదు. కాలనీలో ఇప్పటికీ ఎటువంటి అభివృద్ధి జరగటం లేదు.

– సుదర్శన్, బీఎస్ఎన్ఎల్ రిటైర్డు ఉద్యోగి

దరఖాస్తులు ఇచ్చినా ఫలితం లేదు



ఆర్యనగర్‌లో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్, ప్రజావాణిలో ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కావటం లేదు. ఇటీవల కాలనీలో రోడ్ల మరమ్మతులకు మొరం తీసుకువచ్చి, పోయలేదు.

– చంద్రకిరణ్ గౌడ్, కాలనీవాసి

ఖాళీ స్థలాల్లో మురికి నీరు..



మా కాలనీలో నేటికి కచ్చా డ్రెయినేజీలే ఉన్నాయి. కాలనీలో డ్రెయినేజీలు నిర్మించకపోవటంతో మురుగునీరు ఖాళీ స్థలాలో చేరి కుంటలుగా మారుతుండటంతో దోమలు పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి డ్రెయినేజీలు నిర్మించాలి.

– రాజేష్, కాలనీవాసి

కార్యకర్తల జోలికొస్తే ఊరుకోం!

- బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ



గంగాధర్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: బీఆర్ఎస్ నాయకులు నగరంలోని బీజేపీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకోబోమని పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హెచ్చరించారు. నగరంలోని 11వ డివిజన్ బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి గట్ల గంగాధర్ ఇంటిపై శనివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీరుసీసాలు, కర్రలు, రాడ్లు, మరణాయుధాలతో హత్యాయత్నానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ధన్‌పాల్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. అనంతరం 5వ టౌన్‌కు వెళ్లి ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. నగరంలో బీఆర్ఎస్ నాయకులు, మేయర్, ఎమ్మెల్యే అనుచరులు గూండాయిజం చేస్తూ బీజేపీ కార్యకర్తలపై దాడులకు ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యేకు ఓటమి భయంతో దాడులకు పాల్పడుతున్నారని, దాడులకు ప్రతి దాడులు తప్పవన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు పంచరెడ్డి లింగం, కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, బంటు రాము, ఇల్లెందుల మమత ప్రభాకర్, పుట్ట వీరేందర్, కోడూరు నాగరాజు, భాస్కర్, ఆనంద్, పవన్, కిరణ్, కిషోర్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

గంగల్ లక్ష్మీపతికి ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న ఇతిహాస సమితి సభ్యులు

నిజామాబాద్ సిటీ: విశ్రాంత ప్రొఫెసర్, ఇతిహాస సంకలన సమితి–ఇందూరు శ్రేయోభిలాషి డా. గంగల్ లక్ష్మీపతి వారంరోజుల క్రితం బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతి చెందారు. దీంతో నగరంలో ఆదివారం ఇతిహాస సంకలన సమితి సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. గ్రామ దేవతలు ఆరాధనా సంస్కృతి అనే అంశం మీద పరిశోధన చేసి లక్ష్మీపతి డాక్టరేట్ పొందారన్నారు. సభ్యులు ప్రవీణ్ కుమార్ ఆర్య, రిషి, స్వామి నాథ్, ఇతిహాస సంకలన సమితి సభ్యులు పాల్గొన్నారు.

పీఎం, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం





ఆర్గుల్‌లో మోదీ, అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు.. నల్లవెల్లిలో..



సిరికొండ మండల కేంద్రంలో..

జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/సిరికొండ: జక్రాన్‌పల్లి, ఇందల్వాయి, సిరికొండ సహా పలు మండలాల్లో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. పసుపు రైతుల అభీష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు పీఎం, ఎంపీ చిత్రపటాలకు క్షీరా భిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి లేని పాలన కాంగ్రెస్‌కే సాధ్యం



నీలాలో ప్రచారం చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

రెంజల్(బోధన్): అవినీతి లేని పాలన అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని పార్టీ నాయకుడు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కందకుర్తి, నీలా గ్రామాల్లో ఆయన ఇంటింటికీ తిరుగుతూ పార్టీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నీలాలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ స్థానిక సమస్యల పరిష్కారానికి అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్‌పై విమర్శలకు పరిమితమయ్యారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 6గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. డబ్బులను పంచి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ ఆలోచిస్తుందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి అధికారం అందించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక..

రెంజల్, తాడ్‌బిలోలి గ్రామాలకు చెందిన పలువురు యువకులు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు తాహేర్‌బిన్ హందాన్, అంతరెడ్డి రాజరెడ్డి, నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ఘనంగా ఊర పండుగ



మోపాల్: మండలంలోని కంజర్, సింగంపల్లి, మంచిప్పతోపాటు నగర శివారులోని బోర్గాం(పి)లో ఆదివారం ఆయా గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఊర పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు దేవతలకు నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాభివృద్ధి కమిటీలు, మహిళలు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్, సుద్దపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ఆయా గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఊరపండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతల విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి ఆలయాల్లో ప్రతిష్టించారు. భక్తులు అమ్మవార్లకు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. జీపీ పాలకవర్గ సభ్యులు, వీడీసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



యాదవులు రాజకీయంగా ఎదగాలి

నందిపేట్(ఆర్మూర్): యాదవ కులస్తులు రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివా రం యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్లొల్ల కిష్టన్న, ప్రధాన కార్యదర్శిగా దాసరి సాగర్, ఉ పాధ్యక్షులుగా గొల్ల దేవేందర్, పోలాస రంజి త్, గౌరవ అధ్యక్షులుగా గుజ్జల రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా కొత్తూర గంగమల్లు, కోశా ధికారిగా మధు, యువత అధ్యక్షులుగా గవ్వల విజయ్ ఎన్నికయ్యారు. జిల్లా యాదవ సంఘం కన్వీనర్ బాబురావు, బూస రాజన్న, వ ర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న, లింగారెడ్డి, మహిపాల్ పాల్గొన్నారు.

కొమురంభీం విగ్రహావిష్కరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురంభీం విగ్రహాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసీల కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. విగ్రహదాత ఆర్టీసీ కండక్టర్ నరహరి ని ఎమ్మెల్యే అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, అంజయ్య, రవి, సర్పంచ్ బండమీది జమున గంగాధర్, న్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్‌లో పలు కు ల సంఘాలు ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. మున్నూరుకాపు, గంగపుత్ర, బూక్య తాండ సంఘాల సభ్యులు వేర్వేరుగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించారు. తీర్మాన ప్రతిని బీఆర్ఎస్ నేత రాజాగౌడ్‌కు అందజేశారు.

వేల్పూర్: మంత్రి ప్రశాంత్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉంటామని మండల కేంద్రంలోని దేవాంగసంఘం సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం వారు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

జక్రాన్‌పల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. మండలంలోని మునిపల్లి, లక్ష్మాపూర్, నారాయణ్‌పేట్ గ్రామాల్లో ఆదివారం వివిధ కుల సంఘాల సభ్యులకు రూ.1కోటి 45లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో రూరల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలకు రూ.16కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అనంతరం లక్ష్మాపూర్ శివలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ మోహన్, ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ పాట్కురి తనుజాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, నాయకులు దీకొండ శ్రీనివాస్, నట్ట బోజన్న, అనంత్‌రెడ్డి, రాజన్న, సర్పంచ్‌లు కైలాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



సింగంపల్లి జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న నేతలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలుజేస్తూ, కృషి చేస్తున్నారని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండలంలోని సింగంపల్లి, శ్రీరాంనగర్ తండా గ్రామపంచాయతీ భవనాలను ఆదివారం ఆయన జెడ్పీటీసీ కమల నరేష్, సర్పంచులు కోల గంగాధర్, పరుశరాంతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రూరల్ అభివృద్ధి ప్రదాత బాజిరెడ్డి గోవర్ధన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఉపసర్పంచులు గౌసొద్దీన్, శివలాల్, ఎంపీటీసీలు రమేష్, అనూ సంగ్యానాయక్, డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగన్న, నాయకులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్‌రావు, ముత్యంరెడ్డి, మోహన్‌రెడ్డి, ఉమాపతి, రాజా నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, తండా పెద్దలు, వీడీసీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ముదిరాజ్‌లు





మైలారం నుంచి తరలివెళ్తున్న ముదిరాజ్ కులస్తులు.. పడకల్‌లో..

ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి: ముదిరాజ్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ఈసందర్భంగా సభకు ధర్పల్లి, జక్రాన్‌పల్లి, ఇందల్వాయి మండలాల నుంచి ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులను ప్రతిసారి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మభ్యపెడుతూ తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అన్ని నియోజకవర్గాల్లో ముదిరాజుల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



సిరికొండ: మండల కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు దళితబంధు లబ్ధిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రామస్వామిగౌడ్, పిప్పెర సంజీవ్, పడిగెల రాజన్న, ములుగు రాజేశ్వర్, శ్రీధర్, గణేష్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,300	వెండి (కిలో)	72,800
22 క్యారెట్స్	54,667	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	100	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25 రూల్స్ రంజన్(తెలుగు)-4.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40,4.30 మాడ్-2023(తెలుగు)-1.40 జవాన్(హిందీ)- 7.20 మిషన్ రాణిగంజ్(హిందీ)-10.30
స్క్రీన్-3	చిన్న(తెలుగు)-1.30 10.30 మామా మశ్చీంద్ర(తెలుగు)- 4.30 రూల్స్ రంజన్(తెలుగు)- 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మిషన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25 మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00 మాడ్(తెలుగు)-4.10 జవాన్(హిందీ)- 7.00
స్క్రీన్-2	ది క్వారిస్ట్(ఇంగ్లీష్)-1.00 స్కంద(తెలుగు)- 3.35 మామా మశ్చీంద్ర(తెలుగు)-7.05 మాడ్(తెలుగు)-10.15
స్క్రీన్-3	ది క్వారిస్ట్(ఇంగ్లీష్)-10.35 చిన్న(తెలుగు)-1.10 మిషన్ రాణిగంజ్(హిందీ)-4.10
స్క్రీన్-4	రూల్స్ రంజన్(తెలుగు)-10.00 800(తెలుగు)-1.20 మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40 ది క్వారిస్ట్(ఇంగ్లీష్)-7.40 స్కంద(తెలుగు)-10.15
దేవి	మాడ్(తెలుగు)-11.15 2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00 9.15
నటరాజ్	చిన్న (తెలుగు)
లలితామహల్	మామా మశ్చీంద్ర(తెలుగు)-11.15 6.15 చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15
విజయ్	స్కంద (తెలుగు)